మన ప్రశిక్షకులు అందరి ఆధ్యాత్మిక పురోభివృద్ధిని దృష్టియందుంచుకొని సేవ కొనసాగింతురేని ఆధ్యాత్మికత మనకు నిత్యసన్నిహితమై మన వెన్వెంటనే యేతెంచునట్టి ఆ సుదినము తప్పక రాగలదని నేనాశింతును. నేనత్యంత వార్ధక్య దుర్బల కాయుడను. అయినను యదార్థమగు శాంతిని, మానవత్వమునకు సన్నిహితము గావించుటకు మిక్కిలిగ ప్రయత్నించుచున్నాను. నా యెదుటనున్న కార్యసాధనయందు నేను యోగ్యులైన స్త్రీపురుషుల సహకారమును గోరుచున్నాను. ఈ లోకము స్వర్గమగుననుటలో సంశయములేదు అయితే అందులకు దృఢమైన పరిశ్రమ అవశ్యకము. దివ్యత్వము ఎల్లవేళలయందును మన యధీనమందుడునట్లు మనలో గట్టిపట్టు మాత్రముండవలెను. నేనెప్పుడును నిరాశుడను కాలేదు. నేను ఒంటరిగానే నా కర్తవ్యమునందు నిమగ్నుడనై యుంటిని. అట్టి దీక్షా

ఫలితమే నేడు మన కళ్ళెదుట నున్నది.  నా సమర్థ గురువర్యుల దివ్య హస్తము నా వెనుక వెలుగొందుచుండ నేనెల్లప్పుడును ఆత్మవిశ్వాసపూరితుడనై యున్నాను. మీ యందరినుండియు నేను ఇట్టి ప్రయోజనమునే ఆశించుచున్నాను.

ప్రేమ ప్రతి కార్యమును సులభతరము గావించును. మానవుని అంతిమ లక్ష్యమునకు జేర్చు మార్గమును సుగమము గావించు నిమిత్తము, ఈ ప్రేమయే గురువర్యుల కృపావృష్టిని గురిపించి ప్రశస్తము గావించగలదు. సోక్రటీసు ప్రకారము "ప్రేమ దివ్యసుందర ప్రాప్తికొరకు, మానవాత్మకు ఆకలి యగును".  కాని నా యభిప్రాయము ప్రకారము సత్‌తత్వము జేరుకొనుటకు ప్రేమ అంతర్యమైన మేలుకొలుపు.  అందరినీ ప్రేమించు ఆయనను ప్రేమించుము.  ఆ విధముగా ప్రేమించు ఆయన ద్వారా ప్రతివారు స్వతహాగా ప్రేమించబడుదురు.  తథాస్తు!

* * *

# 6. సాధకుల సందేహాలు – సమాధానములు

- శ్రీ కె. సి. నారాయణ

(పూజ్య బాబుజీ మహారాజ్ జన్మదినము 30-4-2003న పూజ్య కె.సి.నారాయణ గారు కొందరు సాధకుల సందేహాలకు యిచ్చిన సమాధానములు సత్యపథము)

1. పదవ ఆదేశములోని ""భగవంతుని సన్నిధానమును (Feeling the Presence of God)'' భావించుటను దయచేసి వివరించడి.

జ. Feeling the Presence of God అంటే మనముందు ఆయన వున్నట్లు అనుకోవడము. దేవుడు ఎట్లావుంటాడో ముందు మనకు తెలియదాయె. అట్లాంటప్పుడు మనముందు ఆయన వుంటాడని ఎట్లా అనుకోవాలి. Genuine question ఒప్పుకొంటాను. Feeling the presence of God అంటే main point ఏమిటంటే మనలోవున్న లోపాలని మనలోవున్న తక్కువదనాన్ని మనస్సులో పెట్టుకొని దైవము గురించి ఆలోచిస్తే అప్పుడు దైవమనేది ఒక పెద్ద శక్తిగాను మనము ఒక అల్ప వ్యక్తిగాను తెలుస్తుంది. That is the answer of feeling the presence of Master or God. You feel Him only when you feel yourself low. If your attitude is not lowlyness you are not going to feel Him. This is the most

effective way of feeling His presence. అట్లకాకుండా మీరు ఒక శక్తినో, వ్యక్తినో, రూపమునో చూడదలచుకుంటే మాత్రము అది జరగదు. దైవము శూన్యమనేది మనకు తెలుసు. నిరాకారము మరియు ఏమేమో అన్నాము. Nothingness అని అన్నాము. ఇవన్నీ అనుకొన్నప్పుడు దైవాన్ని ఒక వ్యక్తిగా మనము తలచలేము. అటువంటి presenceను మీరు feel చేయలేరు. Presence of God అంటే మనకంటే వున్నతమైన ఒక శక్తి వున్నదనే ఒక ఎరుకతో మనయొక్క తక్కువ తనాన్ని మనసులో పెట్టుకొని ధ్యానానికి కూర్చొంటే అప్పుడు you will be feeling the presence of God. మీలో తక్కువతనాన్ని మీరు చూడకపోతే మీరు దాన్ని తెలుసుకోలేరు. అందుకే దీన్ని commandmentలోనే చూస్తే you read entire command- ment - రాత్రి పరుండబోవుటకు ముందు భగవంతుని సన్నిధానమును భావించుచూ, చేసిన తప్పులకు దీనతతో పశ్చాత్తాపమును తెలుపుకొనుము. అట్టి తప్పులను మరల చేయనని కృత నిశ్చయముతో వినమ్రభావనతో క్షమాభిక్షను అర్థించి ప్రార్థింపుము. కనుక మన దీనత, ఆయనయొక్క వున్నత స్థితులను రెండుగాని మనసులో పెట్టుకొంటే you feel the presence of God. కాస్త ఎదిగిన

అభ్యాసీలు అయితే కొద్దిరోజులు ధ్యానము చేసివుంటే మీకు ఒకవిధమైన నమ్రత అలవడివుంటే ఈ presence అనేది మీకు ఎట్లా తెలుస్తుందంటే physicalగానే you can feel the force responding in the occipital lobe. లేని పక్షములో అది అంత easyగా మీరు అనుభవించక పోవచ్చు. కొద్ది సంవత్సరముల ముందు నాకీ prayer అవసరము లేదండీ అన్నాడు ఒకాయన. ఏమయిందయ్యా అంటే నేను తప్పే చేయను కదా అన్నాడు. తప్పే చేయనని ఒక వ్యక్తి చెప్పినప్పుడు దానికి మనము చెప్పేదేమి లేదిక. చాల సంతోషము, కాని విజ్ఞత వున్న ప్రతి ఒక్కడికి తెలుసు మనము తప్పు చేస్తుంటామని. కాస్తంత ఆలోచన చేస్తే ప్రతి దినము మనము ఎన్ని తప్పులు చేస్తామో మనకే తెలుసు. దానికి ముందు నీ తప్పు నీకు తెలియాలి. పశ్చాత్తాపముగూడిన మనస్సుతో మనయొక్క తక్కువతనాన్ని దృష్టిలో పెట్టుకొని భగవంతడిపైన ధ్యానిస్తే, గురువుపట్ల మీకున్న భక్తిగాని స్థిరముగా వుంటే మీకు occipital prominanceలో response వస్తుంది. అది కొన్ని సార్లు తీవ్రంగా వుంటుంది. , కొన్ని సార్లు తక్కువగా వుంటుంది.

2. ఉదయము ధ్యానములో అనుభవించిన స్థితిని రోజంతా కొనసాగించుట ఎట్లు?

జ. మననము అనేది ఒక శిక్షణ. మననము చేసుకొనవసింది మనమే. పాఠము నేర్పుతాడు టీచరు. ఏ పాఠమైనా కావచ్చు. లెక్కలు కావచ్చు, ఇంగ్లీషు కావచ్చు, సైన్సు కావచ్చు లేకపోతే భగవత్ విషయమే కావచ్చు. చెప్పినప్పుడు శ్రద్ధతో విని ఆకళింపు చేసుకొని తరువాత దానిని మననము చేయడమనేది పద్ధతి. పాట వుంటుందనుకోండి. సరిగమపదనిస పాట నేర్పించినప్పుడు తరువాత సాధన చేయాలి, మననం చేయాలి దానిని. మననం చేయకుండా ownup condition అంటే అది అయ్యే పని కాదు. మననం సరిగా కుదిరితే ధ్యానము quality పెరుగుతుంది. రోజు రోజుకు పెరుగుతుంది. మననం గాని సరిగా లేకపోతే ధ్యానము పెద్దగా రుచించదు. మనకు వచ్చింది మనకు తెలిస్తేనే యింకొకటి అడగవచ్చు. లేకపోతే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంటుంది. Conditon అనేది ధ్యానములో కూర్చొనేటప్పుడు మనకు first and foremost మనకు తెలిసేదేమిటంటే గురువుగారి గురించి తలచుకొంటాము first. O! Master అంటాము. అనడంతోటే మన హృదయంలో కాస్తంత శూన్యత కలుగుతుంది.

మనయెడల మనకే తక్కువ అంచనా వేసుకోవాలనిపిస్తుంది. ఆ శూన్యతని మనమనుకున్న దానికన్నా శీఘ్రంగానే మనయొక్క భావనలు పైకి పెల్లుబుకి పైకి వచ్చేస్తాయి. ఆ ఆలోచనలు మీకు మాకు వచ్చాయి అంటుంటాము. మీలో వున్నదే పైకి వచ్చింది. బయటనుంచి వచ్చింది కాదు. ఆ వచ్చినప్పుడు నిన్న యిటువంటి భావనలు వచ్చాయి. చాలా వరకు మా ఆఫీసు గొడవలు, మా యింట్లో గొడవలు యివే గొడవలే వున్నాయి sir, కాని మీకు మీరే వ్రాసుకొన్నప్పుడు డైరీలో, next day తిరిగి అదే మాదిరి వుందా లేక ఏదైనా కాస్తంత వివేకము అలవడిందా, ఏసమయములో అది చేయాలనేది, ఏ చోట ఏదిచేయాలనేది రెండు కూడా నిర్ణయించబడ్డాయి. తెల్లవారు జామున మనము లేస్తాము. ధ్యానము చేయాలనుకొంటాము. ధ్యానము చేసే చోటువుంది. అక్కడ భగవంతుని గురించి ధ్యానము చేస్తాము. ఈ రోజు మధ్యాహ్నము నాలుగు గంటలకి మా బావగారు వస్తారు. ఆయనను పిలుచుకు రావడానికి పోవాలి. అయనకు ఏర్పాట్లు(arrangements) చేయడం కష్టంగా వుంది అని చెప్పి ఉదయము 4 గంటలకు ఆలోచించేవాడు సమయము, స్థలము, సందర్భము, శుద్ధి లేకుండా వున్నాడన్నమాట. వివేకమున్నవాడు ఏమి చేస్తాడంటే ఆ

సమయములో దాని గురించి ఆలోచించడు. తన ధ్యేయము ఏమిటి, తను ధ్యానములో ఎట్లా వుండాలని ఆలోచిస్తాడు. ఇది అయిపోయిన తరువాత, ఆ bus station guide, Railway station guide, Airport guide తీసుకొని అప్పుడు చూస్తాడు. అది మానేసేసి ధ్యానము చేసేటప్పుడు ఎటువంటి plan of action చేయలేము. అప్పుడు దాని గురించి ఆలోచించడమనేది అవివేకము. కనుక వివేకము పెరిగినప్పుడు, ఈ వివేకాన్ని వుంచుకోవడమనేది next step. Condition వుంచుకోవడమంటే మీరు ఏమనుకుంటున్నారంటే ఏదో ఒకటి మనకు తెలియనిది ఒకటి condition వచ్చింది మనకు అని అనుకుంటారు మీరు. మీరు తెలుసుకోవలసిందేమిటంటే condition అంటే మనయొక్క భావనలు దేనిపైన తిరుగుతున్నాయి. మౌలికంగ?ా మనలో మార్పేమైనా వచ్చిందా, భగవత్పరంగా మనము మాట్లాడుతున్నామా, యోచిస్తున్నామా లేక భగవతేతర విషయము గురించి మనస్సు పోతున్నదా, పోతుంటే ఎంతసేపు దానిలో వెళ్ళింది అనేది తెలుసుకొంటే మీయొక్క ధ్యానము ఎంతవరకు కుదిరిందనేది మీరు లెక్కేసుకోవచ్చు. దాంట్లో నిన్న మనకు వీటన్నిటికీ పెద్ద importance ఏముంది, అంతాకూడా భగవంతుడిదే కదా మనకు

attachment వుండకూడదనే ఒక భావన వుండి మీయొక్క ధ్యాన సమయము అయిపోయిందని మీరు లేచారనుకోండి, next day మీరు ఆ place నుండి start చేయాలంటే ఆ ముందురోజు కాస్త ఆలోచించి వుండాలి. అప్పుడు అది మీకు ownup అవుతుంది. ఈ జ్ఞానమది. ధ్యానము అయిపోయింది, ఇక ధ్యానములో జరిగినదాని గురించి నాకేమి సంబంధము లేదు, రేపు ఉదయము తిరిగి ధ్యానము అనుకొనేవారు సాధారణంగా అక్కడే start అవుతారు తిరిగి. మొదటి గడినుండే start అవుతుంటారు అస్తమానం. నాలుగు గడులు ముందు పోతే ఆ నాలుగో గడినుంచి వుండాలంటే బయలుదేరే స్థితిని మనము మననం చేసుకోవాలి. That is how ownup the condition అనేది అప్పుడు తెలుస్తుంది.

దీంట్లో మనము ముందుకు పోతాము, పోతుంటాము, ఒక చోట ఒక రోడ్డులో. తెలియని రోడ్డు. పోయిన తరువాత కాస్తంత తిరిగి చూడడమనే అలవాటు ఒకటుంది. ఎంత దూరము వచ్చామని. ఇది నమ్మకము లేని విషయము. ఎవరిపైన వాళ్ళకు నమ్మకము లేకపోతే అస్తమానం నేను ముందు వచ్చానా, రాలేదా, అనే ఒక చింతవచ్చి, అదే పెద్ద ధ్యాస అయిపోతుంది. గమ్యములో ఎంతవరకు ముందుకు పోయినామనేది

అస్తమానము చూసుకొంటూ వుండరాదు. Running race లో పరుగెత్తేవాడు వెనక చూశాడంటే వాడు ఎప్పుడుకూడా, he will never reach the goal before others. Evaluation అనేది చేయాలి. కాని ధ్యానము చేసేటప్పుడు evaluation చేయకూడదు. Evaluation తరువాత చేసుకోవాలి. మననం చేసుకొని ఈ condition మనకుందంటే వుందని వ్రాసుకోవాలి.

3. పరుండబోవు సమయమున చేయు ప్రార్థనలో పశ్చాత్తాప భావన ప్రతిరోజు రావటము లేదు. ఈ భావన ఎట్లు వచ్చునో దయచేసి వివరించుము?

జ. ఇంతకుముందు చెప్పాను కదా ఒకాయన నేను తప్పు చేయను, అటువంటివాడికి repentance లేదు, prayer లేదు. నాకు రావటం లేదు అంటే, మీరు చేసిన తప్పు తప్పని మనసులో వస్తే, తప్పకుండా repentance వస్తుంది ఎవరికైనా గాని. చేసిన తప్పుని నేనొకడినే చేస్తున్నానా, వూళ్ళో వాళ్ళందరు చేయడం లేదా, నేను మాత్రం ఎందుకు బాధపడాలి అనుకొనేవాడు natural గా బాధపడడు. Repentance

అక్కరలేదు అతనికి. ఎందుకంటే తప్పని తెలిసుంటే కదా అతని వుద్దేశములో. నేను క్రొత్తగా ఏమిచేశానని అంటాడు. ఊళ్ళో చేయనిది నేను మాత్రము చేసినది ఏమిటి? ఏమీ లేదు. అంటే ఈ మాత్రము దానికి repentance ఎందుకు? కాని భగవంతునినుంచి మనము విడిపోయినా మనుంది చూశారా మొదట్లోనే (When we left our home land). ఆ జ్ఞానముగాని మీకుంటే అదే నాది అసలు తత్వము భగవత్‌తత్వము. ఇంకా పశువులానే పడిపోయినాననుకుంటే అతను పశ్చాత్తాపముతో ప్రతి దినమూ ఏడుస్తుంటాడు. భగవంతునిలో సమానత్వము పొందేవరకు కూడా ప్రతి దినము ఏడుస్తుంటాడు. ఎందుకంటే original స్థితి అది. మనయొక్క original స్థితి ఏమిటంటే భగవంతునిలో సమానంగా వుండడమే. By birth right we have got to be Divine. Morning also నేను చెప్పినట్లు that is our right. దాని నుంచి నేను పడిపోయానని బాధపడుచున్నాడు చూశారా అతనికి పశ్చాత్తాము ఎక్కువగా వుంటుంది. చిన్న లోటుపాట్లు కూడా, చిన్న పొరపాటు కూడా అతనికి చాలా పెద్దగా కనబడుతుంది, హిమాలయమంత కనబడుతుంది అతడికి. అది attitude. అదే ఈ sensitivity లేని వాడికి హిమాలయ కూడా చిన్నదింతే కదా, దాన్ని

దాటేసి వెళ్ళిపోదామనుకుంటాడు. పక్వత వుండాలి మనకు. మనసులో పక్వము చెంది అంటే పండి, అంటే మనసు ఎప్పుడు పక్వము అవుతుందంటే నీయొక్క తప్పులను నీవు బాగా గ్రహించి, దానిని వదిలించుకొనే మార్గము ఆలోచించి కొన్ని నిర్ణయాలు తీసికొని, నియమాలను కొన్ని పాటించాలి. వద్దన్నవి మానెయ్యాలి. దశాదేశములను మన మనస్సులో పెట్టుకొని, clearగా పెట్టుకొని proceed అయితే తెలుస్తుంది మీకు. ఈ ఆదేశము నేను చెయ్యగలుగుతున్నానా లేదా అనే బేరీజు గాని మీరు వేసుకొంటే యిది నావల్ల కావట్లేదే, ఏదేదో అడ్డు పడుతున్నది, నా అహంకారము అడ్డుపడుతున్నది, నా బంధుత్వము అడ్డుపడుతున్నది, నా యొక్క పరిస్థితులు అడ్డుపడుతున్నాయనే భావనవచ్చి పశ్చాత్తాప హృదయములో వుంటే అప్పుడు repentance అనేది వస్తుంది. Repentance అంటే పశ్చాత్తాపము. పశ్చాత్తాపము అంటే ఏమిటి? తప్పు జరిగిన తరువాత పశ్చాత్తాపము. తప్పయిపోయింది అన్న బాధ. ఆ బాధ వున్నప్పుడే నీకు submission అనేది వస్తుంది. Repentance లేనిదే భగవంతుడు answer చేయడు. Ten commandmentsలో part of this. ఈ ప్రశ్న పదవ ఆదేశమునకు

సంబంధించినది. చదవండి, వీలయినంతవరకు సాధన చేయండి. తప్పులు లేవని మాత్రం అనుకోకండి. అంత మాత్రం చేత తప్పులు చేయమని మాత్రం గాని నేను చెప్పను. తప్పులు చేయకూడదు. చేయక పోయినా కొన్ని మన ద్వారా జరిగిపోతూవుంటాయి. నిమిత్త మాత్రులముగా చాలా సార్లు మనము తప్పు చేస్తూ వుంటాము. ఇది పరిస్థితుల ప్రాబల్యమువల్ల జరిగింది, దానికి నేను ఏమి చేయగలుగుతాను అని చెప్పడం correct కాదు. పరిస్థితుల ప్రాబల్యము వల్ల యిది జరిగిపోయిందే ఏమిటయ్యా యిది, యింత దరిద్రమైన స్థితిలో పెట్టావు నన్ను అని చెప్పేసి భగవంతుని ముందు ఏడిస్తే అది కొంతవరకు మనకు ఆధ్యాత్మిక స్థితిలో తోడ్పడుతుంది. కొంతవరకు మనయొక్క తక్కువ తనం మనకు తెలుస్తుంది కాబట్టి.

4. రోజంతా మనము భగవంతుని భావనలో ఉన్నమని తెలుసుకొనుట ఎట్లు?

జ. మనలో వున్న భావాలు మనకు మాత్రమే తెలుస్తాయి. సులభంగా యితరులకు తెలియవు మనము చెప్తే గాని. ఎవరో ఒకరు దుర్భిణీ పెట్టి నీ తలకాయలో యిది వుందని చెప్పడమనేది చేస్తే, పోవయ్యా అంటాము.

సన్నిహితులతో వున్నప్పుడు మనము వాళ్ళతో కూడా మనయొక్క భావాలని, ఆలోచనలని పంచుకొనేటప్పుడు, ప్రేమతో కొంత అడ్డంకి తొలగిపోయి మన యిద్దరి మధ్య, మన మనస్సులోని మాటలను చెబుతాము వాళ్ళకి. అప్పుడు తెలుస్తుంది మనము భగవంతుణ్ణే తలుచుకుంటున్నామా లేక పిశాచాలనే తలుచుకుంటున్నామా అని తెలుస్తుంది. మన మాటలు, మన చేతలు, మన నడవడిక, యివన్నీ తెలుపుతాయి. మనము భగవంతుని గురించి ఆలోచిస్తున్నామా, భగవతేతర విషయముల గురించి ఆలోచిస్తున్నామా అనేది తెలుస్తుంది. గృహస్తు ధర్మం మనది కాబట్టి మన యింట్లో మనతో వుంటారు, గృహిణి గాని, యజమాని గాని, పిల్లలు గాని వుంటారు. వాళ్లతో మాట్లాడినప్పుడు మనము వున్నతమైన ఒక స్థితినుంచి మానవ లేక దైవమైన స్థితినుంచి మాట్లాడుతున్నామా లేక పశువుగా, ఒక రాక్షసుడుగా మాట్లాడుతున్నామా అనేది మనకు మనకే తెలుస్తుంది. ధ్యానమప్పుడు మాత్రము నేను దైవము గురించి తలచుకుంటాను, ధ్యానము అయిన తరువాత నాకు సైతాన్‌లే జ్ఞాపకము వస్తాయని చెప్పినవాడు సాధారణంగా ధ్యానమప్పుడు కూడా దైవము గురించి అంత తలచుకొని వుండడు. అట్టి

ప్రయత్నము ఎవరైనా చేసినాగాని చెల్లదు. కానీ నాకీ ప్రశ్న అంతగా అర్థం కూడ కాలేదు. మనకు ఎట్లా తెలుస్తుంది అని అంటే మనము భోంచేసినామని ఎట్ల తెలుస్తుంది. భోంచేస్తే తెలుస్తుంది. ఇప్పుడు కాఫీ తాగినామని ఎట్ల తెలుస్తుంది? కాఫీ తాగితే తెలుస్తుంది. అలాగే భగవంతుని మనలో పెట్టుకొంటే మనలో వున్నాడని తెలుస్తుంది. మననంలో వుండాలంటే మనలో వుండాల్సిందే. ఎట్ల తెలుస్తుందంటే యింకొకరు ఎట్ల చెబుతారు. నీకు నీవే చెప్పాల్సింది. అన్నీకూడా భగవంతుని విషయాలే అనేసి అనుకుంటే, అను కోవాలి. చాలా వున్నతమైన స్థితి అది. అనుకోవాలనే స్థితికి వస్తే చాలా సంతోషము. కానీ అటువంటి స్థితి సాధారణంగా రాదు. మీరు driving చేస్తున్నారు అనుకోండి. Driving చేసేటప్పుడు మీరు పూజ్య బాబూజీ గారి గురించి తలచుకొన్నాను లేకపోతే నా condition during mediation తలచుకున్నాను అంటే chances of going to hospital ఎక్కువ వుంటుంది.

కాడిపట్టి దున్నేవాడు యిప్పుడు లేడుకాని వుంటే కాడిపట్టేటప్పుడు దానిపైనే మనసు వుండాలి వాడికి. నేను ఇంకేదో పని చేస్తానంటే అదెట్ల నడుస్తుంది. Subconcious levelలో మనము thought of the Master

వుందా లేదా అని ఎట్ల తెలుసుకోవాలి అని అంటే దానికి ఒక answer చెప్పవచ్చు. మనము ఏదో ఒక పని చేస్తుంటాము. ఏదో ఒక పని. పనిలో కాస్త విరామము వచ్చింది. విరామము వచ్చిన మొదట్లోనే మీకు భగవత్ చింతనగాని, మీయొక్క ధ్యానం గురించిగాని భావనలుగాని వస్తే subconcious అది వుందని ఒక నమ్మకముతో మీరు వుండవచ్చు. ఈ gap వచ్చినప్పుడు మనకు భగవంతుడు జ్ఞాపకం రాకుండా యింకేదైనా యితరత్రా unimportant issues పైన మనసు పోయినా లేకపోతే ఈ రోజు పేపర్‌లో ఏముందయ్యా చెప్పు అని అడిగినా, నాకేమి పొద్దుపోవట్లేదయ్యా T.V. పెట్టు అని చెప్పేసేసి అన్నా దాంట్లో మీకు internal condition Masterతో వుందని అనుకోవడానికనికంత ఆస్కారముండదు. వుంటుందో లేదో నీకే తెలియాలి. నా వుద్దేశములో యింకోటి అనుకోవడానికి ఆస్కారముండదు.

5. ఉదయము ధ్యానములో నాకు నిరంతరాయముగ ఆలోచనలు వస్తుంటాయి. వాటిని నిగ్రహించుకొనుట ఎట్లు?

జ. Control of mind and concentration అనే topicsపైన కొద్ది సమయము తరువాత రాఘవరావుగారు మాట్లాడుతారు. ఆలోచనలనేవి ధ్యానములో వస్తాయి. మనిషన్నవాడు బ్రతుకుతున్నంతసేపు తప్పకుండ వస్తాయి. రాకపోతేవాడు చచ్చినట్లే లెక్క. చాలామంది యోగా గురించి మాట్లాడినవాళ్ళు, వేదాంతం గురించి మాట్లాడిన వాళ్ళు ఏమంటారంటే ఒక శూన్యమైన అభావస్థితి వుంటుంది అని చెబుతారు. అది మన అనుభవంలోకి వచ్చింది, వస్తున్నది, వస్తూవుంటుంది అని కూడ తెల్లవారి నేను మాట్లాడినప్పుడు చెప్పాను. కాని నిరంతరము అదే వుంటుంది అని చెప్పినారు చూశారా అది పొల్లు. నిరంతరము ఆ స్థితిలో ఎవరు వుండలేరు. వుంటే నిర్వ్యాపారంగా వుండాలి వాళ్ళు. అది గృహస్థు చేయదగ్గ పని కాదు. నిర్వ్యాపారంగా మనముండలేము. మన పనులు మనకున్నాయి. చాలా చేయాలి. Responisbulities as trustee గా మనకున్నాయి కాబట్టి నిర్వ్యాపారంగా మనముండలేము. ఈ సిద్ధాంతము గృహస్థుకే. ఎందుకు యిన్ని సార్లు చెబుతున్నాను గృహస్థుకేనని అంటే, యిప్పుడు సాధారణంగా మీరు మోక్షము లేక జన్మ రాహిత్యము లేక జీవన్ముక్తిత్వము, ఈ స్థితులు మీకు రావాలని అంటే, సాంప్రదాయపరంగా మీరు తప్పకుండా సన్యాసము

స్వీకరించాలి.  అట్టి సాంప్రదాయాన్ని మనము మన్నించటము లేదు. మన గురువుగారి పుణ్యమా అని గృహస్థుకు కూడా అటువంటి ఆధ్యాత్మిక స్థితులు, గృహస్థు జీవనం గడుపుతూనే తీసుకురావచ్చని ఆయన చెప్పడం జరిగింది.  మనలో కొంతమంది కటువంటి అనుభవమూ వుంది. అందువల్ల మనము సన్యాసము గురించి మాట్లాడము. సన్యాసులు మాట్లాడవచ్చు. నిశ్చలంగా ఒకచోట కూర్చొని, ఎనిమిది గంటలైనా కూర్చోవచ్చు, పది గంటలైనా కూర్చోవచ్చు,. ఓపికను బట్టి వుంటుంది.  మరీ ఓపిక ఎక్కువైపోతే ఒక చిన్న బాలయోగి అయిపోవచ్చు.  మీకు అంతా ముమ్మడివరం బాలయోగి జ్ఞాపకం వచ్చివుంటారనుకుంటాను. ఆయన  కాళ్ళు అట్ల బిగుసుకు పోయినాయి కూర్చొని కూర్చొని.  ఆ స్థితిలో మనముండలేము. అది మనకు చెల్లదు.   we got to be active.  So ఈ one hour timeలో ఏదైతే చెప్పారో అది చేస్తే చాలు.  ఆ cleaning సాయంకాలము సమయము ఎప్పుడుంటుందో దాని ప్రకారము చేసుకొంటే సరిపోతుంది.  ఆలోచనలు వస్తాయి.  ఆలోచన లెటువంటివి వస్తాయనే దానిపైన ప్రశ్న వచ్చినప్పుడు, మొదట్లో యింతకుముందు నేను చెప్పినట్టు ధ్యానం చేసేటప్పుడు కాస్తంత శూన్యత కలుగుతుంది మన తక్కువతనం వల్ల.  ఆ placeని మనలోవున్న

భావనలు పెళ్ళుబుకి పైకి వచ్చి నింపేస్తాయి. సాధారణంగా యివి జీవియొక్క వాంఛలుగాని కోరికలుగాని లేక తృష్ణలుగాని వీటిపైనే వుంటాయి. దీనినుంచి ఆయొక్క భావనలు అంతకంటే వున్నతమైన స్థితికి రావాలంటే, ప్రాణశరీరానికి సంబంధించిన, మానసిక శరీరానికి సంబంధించిన భావనలు ముందు వస్తాయి. తరువాత ముందు మనకు జీవికి సంబంధించినవి వస్తాయి. తరువాత ఈ రెండూ వస్తాయి. ఇవి వచ్చినప్పుడు మనకు తెలిసిపోయేదేమిటంటే మనయొక్క attachments ఎవరెవరికున్నాయి, ఏ attachment ఎక్కువ జ్ఞాపకము వస్తుంది అని గాని మీరు చూసుకొంటే ఆధ్యాత్మికంగా ఎదిగినప్పుడు మీకు కనబడేదేమిటంటే, యివికాకుండా సత్సంగీయుల గురించి భావనలు వస్తాయి. గురువుగారి వుపదేశాల గురించి భావనలు వస్తాయి. ఆయన వ్రాసిన కొన్ని వ్యాసాలు మనసుకు వచ్చి, ఇవి మనకు పూర్తిగా అవగాహనకు కాలేదే, ఈ యొక్క భావం తెలుసుకోవాలి, యింకొకరిని అడగాలి అని ఒక ఆలోచన కూడా మనకు రావచ్చు. ఇటువంటి ఆలోచనలు వస్తాయి అంటే మనకు భావనలు ఎదిగినాయి. ఒక జీవి స్థితిలో, పశు స్థితిలో వున్న భావనలు మనిషిగా మారుతాయి. తరువాత మన యొక్క ఆశయాలు మనసుకు వస్తాయి.

యింకాకూడా భగవంతుని గురించి ఆలోచిస్తున్నానేమిటి, భగవంతుడిలో కలిసిపోయేదెప్పుడు అనే భావన వస్తుంది. జీవిగా వుంటూ నిద్రపైన ఆలోచనలు పెట్టుకొని, నా పడక ఈ రోజు బాగుంటుందా లేదా అని ఆలోచించే వాడు నా భోజనము ఈ రోజు బాగుంటుందా లేదా అని ఆలోచించేవాడు అధికారమైతే వున్నది, భగవంతునితో లీనమైపోవాలనే కోరికైతే వుండడానికి తప్పులేదు కాని, అక్కడ ఆ వ్యక్తికి ఆ అర్హత లేదు. ఆ అర్హత మనము సంపాదించాలి. అది భావనలో ఎదుగుదలవల్ల వస్తుంది. భావనలో ఎదుగుదల ఎప్పుడు వస్తుందంటే మనయొక్క ధ్యేయాన్ని మన మనసులో clearగా పెట్టుకొంటే వస్తుంది. వేరేవేరే ఆలోచనలు వచ్చే అవకాశము లేదు. భోంచేసేటప్పుడు భోజనము చేయడమే అలవాటుగా పెట్టుకోవాలి. భగవంతునికి మనము కృతజ్ఞతతో ప్రార్థన చేసి భోంచెయ్యాలి. భోంచేసేటప్పుడు ఈ రోజు cricket match score ఎంత? లేక ఈ రోజు అసెంబ్లీలో debate ఏమిటి? అనే దానిపైన మనసు పెడితే, మీకు తిన్న అన్నము జీర్ణముగాక పోవచ్చు ఒకటి. కాని చాలా ముఖ్యముగా జరిగేదేమిటంటే ఆధ్యాత్మికంగా దెబ్బతింటారు. ఎందుకంటే, ఏఏ సమయాలు వుపయోగించుకొని భగవత్ పరంగా మన భావనలు మళ్ళించుకోవాలో, ఆ

సమయాలను మనము వినియోగించుకోవాలి. వినియోగించుకోకపోతే సాధారణంగా మీకు ధ్యానమప్పుడు కూడా అటువంటి ఆలోచనలే వస్తుంటాయి. భావనలు అన్నీ సమసిపోవాలనే స్థితిరాదు. కాని ప్రాణాహుతి వల్ల కావచ్చు లేక మీ ధ్యానములో మీ యొక్క progress వల్ల కావచ్చు. కొన్ని సమయాలలో కొంత సేపు మీకు ఎటువంటి భావనలు లేక, time concept తెలియక, time కూడా మనకు తెలియదు. Space మనము ఎక్కడున్నామో తెలియదు. అటువంటి స్థితులు వస్తాయి. కాని అవి కొద్దిసేపు మాత్రమే వుంటాయి. ఈ కొద్దిసేపు మాత్రమే వుంటాయనే అవగాహన గాని మీకు వస్తే మీరు అంతగా బాధ పడరు. నిరంతరము అలాగ వుండాలని ఎవరో చెప్పినారని మీరు విన్నారు కాబట్టి, అవి వదిలించుకోవలసిన బాధ్యత కూడా మీదే. అది విజ్ఞానమయ కోశములో వున్న ఒక క్లేశము వదిలించుకోండి. వదిలించుకొంటే యిటువంటి బాధ వుండదు.

6. మనకు ఇవ్వబడిన స్థితిని స్వంతము చేసుకొనుట ఎట్లు? ఆ స్థితిని అర్థము చేసుకొనుట ఎట్లు?

జ. ఆధ్యాత్మిక స్థితులలో చాలా మొట్టమొదటిగా మనకు రావలసింది ఈ వైరాగ్యమనే భావన.  ఈ వైరాగ్యమనే దానిపైన కూడా మనకు ఆ due attachment వుండాలి.  అది భగవంతునిపరంగా ఎక్కువగా వుండాలి అనేది morning కూడా చెప్పడం జరిగింది.  ఈ due attachment అనేది develop అయిందా లేక చాల undue గా attach అయి వున్నానా అనేది ఎవరికి వాళ్ళు వ్యక్తిగతంగా తెలుసుకోవలసిన విషయమేగాని, యితరులు దాన్ని judge చేయలేరు.  కాని ఈ వైరాగ్యమనేది తప్పకుండా రావాలి. వైరాగ్యము రావడానికి ఈ సిద్ధాంతములో వున్నంత అవకాశం వేరే దాన్లో లేదు.  ఎందుకంటే అక్కడ ఏ బుద్ధుడి మాదిరో, ఒక శవము పోతుంటే చూసి మనము కూడా యిట్ల అయిపోతామేమోనని ఒక శ్మశాన వైరాగ్యం పెంచుకోవడం. కష్టమువుంది కాబట్టి, జీవితములో కష్టమనేది వస్తుంది. జననమనేది వుంది, మరణమనేది వుంది దీని గురించి చూడాలి అని చెప్పేసి, యిటువంటి ఆలోచనలు చేసి, వాటిలో పక్వము చెంది, ఈ జన్మానికి యిట్లానే జరుగుతుంటాయి ప్రయోజనమేమి లేదని, ఒక విధమైన వైరాగ్యమనేది అలవడుతుందని, సదా మననం చేసి, పెద్దలు చెప్పారు అని చెప్పేసేసి, వైరాగ్యాన్ని మననం ద్వారా సిద్ధింప జేసికొంటారు.  మనము

యిక్కడ మన సిద్ధాంతములో ఎప్పుడైతే శూన్యస్థితిని, అభావన స్థితిని మీకు ధ్యానసమయములో అనుగ్రహింపబడుతుందో, ఆ అనుగ్రహం మిమ్మల్ని ఏంచేస్తుందంటే మరి నిజంగా ఏమిలేము కదా, మనకు ఎందుకు ఈ attachment అనేది వస్తుంది. అప్పుడు నిజానికి చెప్పదలచుకుంటే ఈశావాశ్య వుపనిషత్తులలో మొదటి పదంకూడా అప్పుడే అర్థం అవుతుంది. "ఈశావాశ్య మిదం సర్వం'' అనే మాటకు అర్థం అప్పుడే తెలుసొస్తుంది. అంతా ఆయన్దే, భగవంతునిది, మనదేముంది అనే feeling వస్తుంది. భగవంతుడు అనేది ఒక వ్యక్తి కాదు, ఒక చైతన్యము అనే భావనతో మనము వున్నాము కాబట్టి, యింకా చాలా సులభంగా అర్థమవుతుంది మనకు. మనకు మనదంటూ ఏమీలేదు యిక్కడ అనే ఒక జ్ఞానము వచ్చినప్పుడు, మన దగ్గరవున్నది చాలా జాగ్రత్తగా వినియోగించి, దాన్ని పదిరెట్లు పెంచి, యితరులకి వుపయోగార్థము ఖర్చు పెట్టడమనేది మనయొక్క duty as a trustee. Trustee అంటే మన దగ్గర యిచ్చారు పది రూపాయలు, భద్రంగా trust క్రింద పెట్టాను అని చెప్పేసేసి అంటే అది trustee క్రింద రాదు. పదిరూపాయలిచ్చినదాన్ని, వంద రూపాయలు చేయవలసిన అవసరం నీకే వుంది. దాన్ని plan చేయాలి. ఆ వంద రూపాయలు చేసి నీకు జమ

కట్టుకోకూడదు. ఇతరులకు ఖర్చు పెట్టాలి. Trustee అంటే ఎప్పుడూకూడా ఒక పెద్ద ధనాన్ని మనకు యిచ్చినప్పుడు యితరులకు వుపయోగించేటట్టు చేయడమే మన duty. పిల్లలను పెంచాలి. Trustee క్రింద మనకు యిచ్చారు కాబట్టి మనం పెంచాలి. పెంచి వాళ్ళు సంఘానికి వుపయోగపడేటట్లు చేసి, ఆధ్యాత్మికంగా ఎదిగేటట్లుచేసి మనయొక్క duty మనం తీర్చుకోవాలి.

7. స్థితిని స్వంతము చేసుకొనుట ఎట్లు? (How to ownup the condition?)

జ. ఈ ఆధ్యాత్మిక స్థితుల్లో ఎప్పుడూ వైరాగ్యము గురించి కాస్తంత ఎక్కువే మాట్లాడాము. ఇట్లాగే వివేకము. తరువాత మనము ఒకరిపైన ఒకరము ఆధారపడివున్నాము, భగవంతునిపైన మనము ఆధారపడి వున్నాము అనే జ్ఞానము తరువాత భగవంతునిమీద కలిగే భక్తి తరువాత శరణత్వము, పూర్తిగా నాదేమీ కాదయ్యా అంతా నువ్వే అనే ఒక భావనతో వుండడము. ఇవన్నీ ఆధ్యాత్మిక స్థితులు. దీన్లో ఏ భావము మీకు ధ్యానము చేసేటప్పుడు ఎక్కువగా వచ్చిందో, ఎంతసేపు దానిపైన నిలకడగా వుండిందని గాని తెలిస్తే అది మీకు ధ్యాన సమయములో మీకు యివ్వబడిన అనుగ్రహము. That

is the condition. ఆ condition ఎట్ల ownup చేసుకొంటామంటే మననం ద్వారా. మనకు ఈ condition యిచ్చినారు ఈ రోజు. దీనికి తగినట్టు నేను behave చేయాలి, సదసత్ వివేకము అనేది ఈ రోజు వెలిసింది నా మనస్సులో. సదసత్ వివేకము వల్ల ఎట్ల ప్రవర్తించాలో అట్లాగ ప్రవర్తించాలేగాని, అవివేకిగా ప్రవర్తించరాదు. అర్థం చేసుకొనవలసిన concept ఏమిటంటే, మనయొక్క భావనలు, మనయొక్క ఆంతరంగిక స్థితిని తెలుపుతుంది. మన చర్యలు మన బహిర్గతమైన మన చిత్త వృత్తిని తెలుపుతుంది. వీటి రెండిటికి సమన్వయం కుదరాలి. అందుకనే Master అంటుంటారు inner and outer should become same అని. నీ భావనలు ఎట్ల వున్నాయో నీ చర్యలు కూడా అట్లాగే వుండాలి. అది owningup the condition అంటే. నీ భావనలు పరమోత్తమంగా వుండి, మన యొక్క చర్యలు అధమంగా వుండి లేకపోతే అ వుత్తమమైన స్థితి తెలుపకుండా అంతకంటే కాస్తంత తక్కువ స్థాయిలో పనిచేసిందంటే, outer and inner not in the same wavelength. How to ownup the condition అంటే ముందు తెలుసుకోవాలి మనకు ఏమివచ్చిందని. అంటే విశ్లేషణ చాలా ముఖ్యము. విశ్లేషణ రావాలంటే మాత్రము స్థితులగురించి

మీకు అవగాహన వుండాలి. దాని గురించి చాలా వ్రాశారు, మన సంస్థలో కూడా మనము వ్రాశాము. అన్నిటికంటే ముఖ్యంగా వ్రాసుకోదలుచుకున్నది, తెలుసుకోదలుచుకున్నది మీ హృదయంలో చూడండి. మీకు ఏ భావనలు వస్తున్నాయనేది మీకే తెలుస్తాయి. కూర్చొనేటప్పుడు మనకు హృదయంలో దివ్యజ్యోతి వుందని, ఆ వెలుగు కానరానిదనే భావంతో మనం కూర్చొంటాము కాబట్టి దానిపైనే మనము నిలకడగా వుండి, మొట్టమొదటగా మనకు అక్కడ తెలిసేదేమిటంటే అటువంటి భావన అంత సులభం కాదని. నాకు ఆ భావనలో మనసు కుదరలేదని complaint యివ్వడం సరికాదుకాని, కుదరలేదని తెలిసికొని మీయొక్క చిన్నతనాన్ని గాని మీరు ఒప్పుకొంటే, తలకాయ కాస్తంత వంచితే అప్పుడు ఆధ్యాత్మిక స్థితులు అవే వస్తాయి. అట్లాకాకుండా నేను ఈ ప్రయత్నం చేసినా నాకు ఈ స్థితి రాలేదు, నేను చూడలేకుండా పోతున్నాను అని చెప్పేవాళ్ళు, వాళ్లయొక్క స్వశక్తిపైన ఆధారపడేవాళ్ళు ఎక్కువ, వాళ్ళు పెద్దగా ఆధ్యాత్మికంగా ఎదగలేరు. మనయొక్క చర్య మనకు తప్పదు. మనము దినము మన యొక్క సాధన మనము చెయ్యాలి. ఎందుకు చెయ్యాలంటే అది గురువుగారియొక్క ఆదేశము కాబట్టి. దశాదేశములలో

మొదటిది ధ్యానము చెయ్యమని. ఆ ఆదేశము పాటించండి ముందు. తరువాత మిగతాదంత చెయ్యవచ్చు. ఆదేశము పాటించినప్పుడు దాని ప్రకారము మీరు మీ జీవితాన్ని మలచుకున్నారా లేదా మీ భావనలు దానికి తగినట్లు వున్నాయా లేదా అనేది మీకే తెలుస్తుంది.

8. కొన్ని సార్లు ధ్యానములో నాకు ఐహిక సంబంధమైన ఆలోచన పదేపదే నిరంతరాయముగ వచ్చుచుండును. ఈ సమస్యను అధిగమించుట ఎట్లు?

జ. Don't make any effort. Keep quiet. Meditationలో మనకు వచ్చే భావనలు పదేపదే వస్తున్నాయంటే అది చాలా ముఖ్యమైన విషయము. ఆ ముఖ్యమైన విషయము మీయొక్క అన్నమయకోశానికి సంబంధించినదా, ప్రాణమయకోశానికి సంబంధించినదా అనే అంతవరకే మీరు చూసుకోవాలి. ఎందుకంటే మనోమయ, విజ్ఞానమయ కోశాలలో సాధారణంగా మనకటువంటి problem రాదు. ఏదో పైథాగరస్‌కు వుండే problem, ఐన్‌స్టీన్ కుండే problem, న్యూటన్‌కు వుండే problem మనకుండదు. మనమా స్థితిలో ఎక్కడా లేము. నాకు తెలిసి యిక్కడున్న వాళ్ళు ఎవరూ లేరు ఆ స్థితిలో. స్నానం చేస్తున్నాడట పైథాగరస్ అక్కడ వచ్చింది ఆ

ధీరమ్.  అక్కడ వచ్చింది అతని తలకాయలో.  కనుక నిరంతరం అతని భావనలు ఏదో ఒక వున్నతమైన ఒక intellectual problem పైన మనసు వుండేది.  మనకు అటివంటి బాధ లేదు.

మనకుండేది అన్నమయ కోశము లేక ప్రాణమయకోశానికి సంబంధించిన subject.  ఈ భావనలే అదే పనిగా వస్తున్నాయి అనుకోండి, మీరు భోంచెయ్యలేదనే అనుకోండి, మీరు meditaitonకు కూర్చున్నారు అనుకోండి, భోజనంపైన, ఆకలిపైన మీ బుద్ధి పోతూనే వుంటుంది. అందుకని meditaion మానేసి కొంత భోంచేసిన తరువాత meditation చెయ్యండి.  ఎందుకంటే క్షుద్బాధ వున్నప్పుడు meditaion కుదరదు. పిపాస వున్నప్పుడు కూడా ఎవరూ చేయలేరు.  నీళ్ళు కావాలన్నప్పుడు నీళ్ళు త్రాగవలసిందే.  అందుకని ఏమి చెబుతాము.  Meditation చేసేటప్పుడు మరీ extremesలో వుండకూడదు. ఏది ఎక్కువ తినకూడదు, తక్కువ తినకూడదు.  ఎక్కువ నిద్ర వుండకూడదు.  తక్కువ నిద్ర వుండకూడదు.  అన్నీకూడా balance చేసుకుంటూ వస్తే ధ్యానము కుదురుతుంది.  అటువంటి పరిస్థితుల్లో మీకు అన్నమయ, ప్రాణమయ కోశము యొక్క భావనలు చిత్తవృత్తులుగా వుండవు.  అప్పుడప్పుడు

వస్తుంటయి ఆ భావనలు. దాన్ని you can treat them as uninvited guests. పిలవని అతిథిగా వచ్చారు కాబట్టి. సరే వచ్చిపోతారు వదిలేసి. కాని యివిగాని మీలో అణగి వున్న ఒక కోరికగాని వుంటే ఈ రెండు కోశాలకు సంబంధించి కోరికలు అణగద్రొక్కబడివుంటే మాత్రము పదేపదే వస్తాయి. అప్పుడుకూడా solution ఏమిటంటే వూరికే వుండడమే. దానిని మీరు ఎక్కువగాని కదిపితే అది యింకా ఎక్కువ అవుతుంది. ప్రాణాహుతిద్వారా దాన్ని వదిలించు కోవచ్చు. Point B, & Point A meditationగాని మీరు correctగా చేస్తే యిటువంటి భావనలు మిమ్మల్ని విసిగించేంతగా వుండవు. లేకపోతే మనకు విసుగు పుడుతుంది. విసుగుపుట్టి ధ్యానమునుండి లేస్తాము. విసుగు పుట్టకుండా వుండాలంటే యివి రెండూ చేసుకుంటే చాలావరకు తగ్గుతాయి. అప్పుడూ తగ్గలేదనుకుంటే మాత్రము మీరు మూడు బిందువుల జపము గాని, నాలుగు బిందువుల జపముగ?ాని మీ ప్రశిక్షకుని అడిగి కొద్దిరోజులు practice చేస్తే you can get back to regular meditation. అంత తీవ్రస్థాయిలో సాధారణంగా వుండకపోవచ్చు. ఎప్పుడైతే మీరు ocean of Bliss లో కూర్చొని అది మిమ్ముల్ని క్షాళన చేస్తుందనే భావన ఒకటుంది చూశారా ఆ పద్ధతిగాని practice చేస్తే

సాధారణంగా అంత తీవ్రంగా మీకు మానసిక వ్యధ వుండదు. పదేపదే ఆలోచనలు వస్తాయి అనేటప్పుడు, సాయంకాలము మనము సినిమాకు పోదలచుకున్నాము 9 గంటలకు. నాలుగు గంటలకు మనము ధ్యానములో కూర్చొని, అబ్బాయిని పంపించాము వాడికి టిక్కెట్ దొరుకుతుందోలేదో, టిక్కెట్ పట్టుకొస్తాడో లేదో అనుకుంటే మాత్రం చాలా కష్టం. మీ నిర్ణయాలు మీరు తీసుకోవల్సివస్తే కొన్ని వదలుకోవలసి వస్తాయి. అందుకనే ఈ subjectకు వచ్చేసరికి కాస్తంత sacrifice కావాలి. మన ఆలోచనలు సాధారణంగా ఒక విషయంపైన పోయిందంటే, ఎందుకు పోయింది చెప్పండి. అదేమయినా లెక్కల ప్రశ్నా లేక సైన్స్ ప్రశ్నా. మనకు అటువంటివి రావు. భగవంతుని పరంగా వుండాలి. భగవంతునిపరంగా మనకుండాలంటే బాబూజీ గారి పుస్తకాలు చదువుకున్నా లేక యితరత్రా భాగవతభారత పుస్తకాలు చదువుకున్నా నష్టంలేదు. ఎందుకంటే అవి భగవత్ విషయంపైనే వుంటాయి. భారతానికి మన సాధనకి సంబంధంలేదు కాని భారతం చదవడం వల్ల తప్పని మాత్రం నేను చెప్పను. చదువు. మంచే చెప్పారు కదా అని విను. భగవత్పరంగా మన భావనలుండాలి. ఆ మననం అట్లాగే వుండాలి. మనం వున్నతమైన వ్యక్తులతోనే తిరగాలి.

లేకపోతే దుస్సాంగత్యము వల్ల వచ్చే భావనలు తప్పకుండా మిమ్ములను చెడుపుతాయి. దాంట్లో కుర్రాళ్ళు కాస్త careful గానే చూసుకోవాలి. You should know your company. కొంతమంది నాకు వ్రాశారు. కొంతమంది నేను వద్దన్నా నా రూములోకి వచ్చి నానా గందరగోళం చేస్తుంటారు, ఏమి చెయ్యాలి అన్నాడు. ఏంచేస్తారు వాళ్ళకి నిర్మొహమాటంగా లోపలకు రావద్దని చెప్పాలి. ఏమి చేస్తాం సార్ నాకు కోపం వుండకూడదు కదా అంటే ఎందుకుండకూడదు. తప్పుచేసినప్పుడు తప్పకుండ వుండాలి. తేలు వచ్చికుడుతానంటే దాన్ని బయటకు పంపించేయాల్సిందే కదా. లేదు తల్లి నీవు నాలుగు సార్లు కుట్టు, నా యొక్క ఓపికతనాన్ని నీకు తెలియజేస్తాను అని అంటే, అ చర్యను try చేయి అని అంటాను. సత్సంగాన్ని పుస్తకంద్వారా గాని, వ్యక్తిగతంద్వారా గాని అలవరచుకొని మనం సాధారణంగా మన ధ్యేయంగాని మనస్సులో పెట్టుకొంటే మన duties, responsibilities గృహస్తు ఏమిచెయ్యాలో అవి చేస్తుంటే సాధారణంగా అటువంటి వృత్తులు రావు. ఒకటి రెండు వస్తే మనకు వచ్చే నష్టమేమీ లేదు. You can brush it aside.

9. మననం చేసుకొనుట మరియు పదేపదే ఆలోచించుట. (Contemplation and broodingness.)

జ. జరిగిపోయిన విషయంపైన ఆలోచించడం అవివేకం. దాని వల్ల ఎవరూ ఏమి సాధించి లేదు. అటువంటి అవివేకమైన పని మనంగాని చేస్తే, మనకు వచ్చేదేమిటంటే ఒక వ్యక్తిపైన దురభిప్రాయము. తప్పే చేసుండవచ్చు మరి మన్నించగల స్థితిలోనే అయివుంటుంది ఏ తప్పయినాగాని మొదట్లో. ఎప్పుడయితే brood చేస్తామో, లేకపోతే దానిగురించి పదేపదే ఆలోచిస్తామో, ఆ విషయం ఎప్పుడో జరిగిపోయింది. నిన్న గావచ్చు, మొన్న గావచ్చు, ఒక నెలగావచ్చు, ఒక సంవత్సరం గావచ్చు. అది మనస్సుకు పదేపదే వచ్చి మిమ్మల్ని ఒక విధమైన prejudiceకు గురిచేస్తుంది. Hatred develop అవుతుంది, Enemity develop అవుతుంది. దీని వల్ల వచ్చేదేమిటి? ఇతర negative emotions. Negative emotions can kill your soul, you can never be happy with this negative emotions. Happyగా వుండాలంటే positive emotions వుండాలి. Brooding వల్ల జరిగే తప్పేమిటంటే యిటువంటి negative emotions develop అవుతాయి. Brooding nature

మానుకోండి, gloominess మానుకోండి. ప్రయత్నపూర్వకంగా మారవచ్చు. కాని ఎప్పుడయితే మీ యొక్క అహంకారం ఎక్కువగా వుంటుందో మీరు చేసిందే సరైనదనే భావన మీలో వుంటుందో ఇతరులను మీరు బేరీజు వేసికొని వారు చేసింది తప్పనే భావన మీలో వుంటుందో brooding అంత సులభంగా పోదు. Meditaion experienceలో మనయొక్క తక్కువదన్నాన్ని మనంగాని మనస్సులో పెట్టుకొంటే, శూన్యభావాన్ని, మనం అనుభవించినదాన్ని మన మనస్సులో పెట్టుకొంటే, ఏ వ్యక్తికి మీరు importance యివ్వలేదో, మంచికిగాని, చెడుకుగాని, ఆ రెండూ లేనప్పుడు brooding అనేది వుండదు. Brooding is a worst mental disease, get rid of it. Contemplation వేరే, brooding వేరే. ఒక వున్నత భావంపైన మనయొక్క మనస్సు లగ్నంచేసి, పదేపదే మననం చేయడమనేది ఆ యొక్క భావంపైన మన మనస్సు స్థిరంగా వుండేటట్టు చేస్తుంది. అది మననం, contemplation.

* * *

# Determination

**- Pujya Babuji Maharaj**

What I want is that all of you rise as sun of spirituality!

But how is it possible?
When you do not let the shadow of earth eclipse the sun

And when that is possible?
When you orbit in such a way as your movement be direct.

How to find this orbit?  How to move direct?
By keeping the destination in full view.

How to remember the destination?
By becoming one with it

And when can a person be one with that?
When you lose yourself.

And how to lose oneself?
By bearing no other thought in the heart than that

And how is that possible?
By practice

How practice is possible?
Through love and interest.

How love and interest can be engendered?
By remembering constantly.
And how constant remembrance be cultivated?
Through determination.

How determination is possible?
When we gird up our loins to sacrifice our pleasures and to shake off idleness.

## CONSTANT REMEMBRANCE

**I remained very happy in your company. When all of my associates gather at one spot. It becomes a temple for me and it is their duty to make their hearts as the temple themselves. I am happy that all of you follow the meditation prescribed; but there are a few who remain non-attached after the meditation is over. They forget the idea of God and begin to remember themselves throughout the light of the Sun. It is their work to shape themselves for the Divine purpose. At its start if they think that this is our Mission and our God then they will be helped much in His remembrance.**

**- Pujya Babuji Maharaj**

**-**